## కేసీఆర్‌సర్కారును నిలబెట్టుకుందాం

◆ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 23: అభివృద్ధి కొనసాగేందుకు కేసీఆర్ సర్కార్‌ను నిలబెట్టుకుందామని, వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె మండలంలోని మున్ననూర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతుబంధు ఎకరానికి రూ. 16వేలు, పేద మహిళలు సౌభాగ్యలక్ష్మి ద్వారా రూ.3వేలు, రూ. 400కే వంటగ్యాస్, తెల్ల రేషన్ కార్డుపై సన్నబియ్యం సరఫరా చేయడం, స్వశక్తి మహిళా సంఘాలకు దశలవారీగా సొంత భవనాల నిర్మాణం, ఆసరా పింఛన్లు దశలవారీగా రూ. 5016, దివ్యాంగులకు రూ. 6016లు అందజేయడం, అగ్రవర్ణాల పేదలకు గురుకుల విద్యాలయాల ఏర్పాటు వంటివి జరుగుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, ఎంపీపీ అడ్డాకుల సంధ్య, సర్పంచ్ శేఖర్‌యాదవ్, ఉప సర్పంచ్ బాలరాజు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతియాదవ్, బీఆర్ఎస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు జనుంపల్లి అనురాధ, శశికళ, గ్రామాధ్యక్షుడు సాయిరాంశెట్టి, నాయకులు సుధాకర్‌రెడ్డి, జె. నీలారెడ్డి, మల్లేశ్, నాగశేషు, శివ, స్వామి, రామకృష్ణ, నర్సింహారెడ్డి, శేఖర్, సూర్యవంశం గిరి, ప్రశాంత్, మోహన్, రవి, ప్రమీల, సాయిలీల, రేఖ, పద్మావతి, లక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



మున్ననూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

## తెలంగాణలో ముస్లింలకు సముచిత స్థానం

◆ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరి ముస్లిం యువకులతో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 23: తెలంగాణలో ముస్లింలకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం ఉందంటే అది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పట్టణ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ సమక్షంలో ఆగాన్, నయ్యూం ఆధ్వర్యంలో 70మంది ముస్లిం యువకులు, అలాగే ఇమ్రాన్, అస్లం, అబ్బాస్, హలీం ఆధ్వర్యంలో మరో 200 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్న నిరంజన్‌రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో యువత ఉపాధి కోసం ప్రత్యేక ప్రణాళికలను మంత్రి నిరంజన్‌రెడ్డి స్వయంగా రూపొందించారని, రానున్న ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు పర్చేందుకు సిద్ధం చేశారన్నారు.అలాగే పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, ఆయన గెలుపుతో వనపర్తి మరింత విద్య, ఉపాధికి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. అందుకోసం మనందరం కలిసి కట్టుగా మంత్రిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, వంశీకృష్ణ, ముదస్సర్, యూసుఫ్, జావీద్, నందిమల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is here by informed that my client **Mr.Ch.Nagamanga Raju** is intending to purchase the property being House No.7-81, In Sy.nos.56/B, Plot No.28 admeasuring 175 Sq.yds situated at Nagavarm Municipality, Wanaparthy Mandal and District and House No.4-63, In Sy.nos.56/B, Plot No.28 admeasuring 75.60 Sq.yds situated at Nagavarm Municipality, Wanaparthy Mandal and District from **Mr.K.Kiran Kumar** who has acquired the same vide Registered Release Deed bearing doc no.2755 of 2023 dated 27.02.2023 registered at SRO, Wanaparthy from Mrs.G.Krishnaveni and Mrs.M.Sharada. It is further informed that **Mr.K.Kiran Kumar** has lost/misplaced his original link title document i.e. Registered Sale Deed bearing doc no. 2049 of 1992 dated 03.07.1992 and Registered Rectification Deed bearing Doc.No.3101 of 1994 dated 19.11.1994 pertaining to the said property and he has lodged a police complaint for the same with Wanaprthy Rural, Police Station and later the police have issued a Missing Documents non traceable Certificate vide File NO.1520011231856063552 dated 01.11.2023 stating that they have put efforts to trace the missing documents but the same were not traceable.

Further it is informed that, any person who has found/finds the above mentioned documents may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone or If any person(s) is/are having any objections, claims, right, lien, title over the said property may please contact the undersigned within 10 days from the date of publication of this notice with relevant documents in support of their claim, as my client, **Mr.Ch.Nagamanga Raju**; is intending to purchase the property by availing a loan from **Piramal Capital & Housing Finance Ltd.**

As otherwise my client will proceed with the transaction, treating no claims whatsoever in nature over the said property.

**Sd/- Mr.Sriram Regani,** Advocate
Flat No.307, MNK'S Vittal's Central Court,
New Bhoiguda, Secunderabad -500003
Cell: 9849781090, Email:sriramregani@gmail.com

## 27న ఉచిత ఔషధం అందజేత

వనపర్తి టౌన్, నవంబర్ 23: ఈ నెల 27 కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఉచిత ఔషధాన్ని అందజేయనున్నట్లు వనపర్తి వికాస తరంగిణి నిర్వాహకులు అయ్యలూరి రఘునాథాచార్యులు తెలిపారు. అస్తమా, జలుబు, దగ్గు, తుమ్ములు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందేందుకు, ఆయాసం, డస్ట్‌అలర్జీ తదితర వ్యాధుల నివారణకు ఈ ఔషధం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి అర్ధరాత్రి 12గంటల నుంచి 12:30 గంటల మధ్య ఇవ్వబడుతుందని, ఔషధం కన్నా ముందు మంచినీటితో నోటిని శుభ్రం చేసుకొని ఔషదం స్వీకరించిన 15 రోజుల వరకు ఏ విధమైన మాంసాహారం తినరాదని, కార్తీక మాసం నాడు ఆవుపాలతో తయారు చేసిన ఈ ఆయుర్వేధ ఔషధంతో అద్భుతమైన ఫలితం వస్తుందని తెలిపారు. ఔషధం కావాల్సిన వారు 9441303368 నెంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఎన్‌సీసీ విద్యార్థులతో కమాండింగ్ అధికారి

## ఘనంగా ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం

వనపర్తి టౌన్, నవంబర్ 23: జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఎన్‌సీసీ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐదు విద్యా సంస్థలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 8వ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండర్ అధికారి కల్నల్ సుధీర్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. నిర్మాణాత్మక నాయకులు ఎన్‌సీసీ వ్యవస్థ తయారు చేస్తుందని, ప్రతి విద్యార్థి ఎన్‌సీసీలో చేరి నైపుణ్యాలు, నైతిక విలువలను నేర్చుకొని సమాజానికి పనికి వచ్చే మనుషులుగా తయారు కావాలని, సమాజంపై ఉత్తమ ప్రవర్తన, ఆదర్శ భావాలను ప్రదర్శించాలని పేర్కొన్నారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎన్‌సీసీ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బహుమతులను అందజేశారు. అదేవిధంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి, జీహెచ్‌ఎం తారాభాయి, శ్రీనివాసులు, ఎన్‌సీసీ అధికారులు శిరీష, భారతి, చెన్నపద్మ ఉన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న 8వ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సుధీర్‌కుమార్



రక్తదానం నిర్వహిస్తున్న అధికారులు

**NAMASTHE TELANGANA CLASSIFIEDS**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**NAVABHARATHI COLLEGE OF EDUCATION**
(Approved by N.C.T.E. – New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
VIDYANAGAR COLONY, PEBBAIR – 509104, WANAPARTHY – DISTRICT, TELANGANA STATE.
COLLEGE CODE: NBCP
SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2023-2024.

The following Candidates allotted by Convener TS Ed.CET-2023, has not reported to the college till date. He/She has to report the college on or before **29-11-2023** at 5 P.M. otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admissions on **01-12-2023** at 11:00 A.M. to 5:00 P.M. in the college premises.

| Sl. No. | Rank | H.T. No. | Name | REG | Caste | Sex | Allotment Details | Phase | Methodology |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 15378 | 2325101241 | MALOTH ROJA | Non Local | ST | F | REG_ST_UNR_FEMALE | Special Round | BIOLOGICAL SCIENCES |
| 2 | 17254 | 2325108145 | T MANASA | OU | BC-D | F | REG_ST_UNR_FEMALE | Special Round | BIOLOGICAL SCIENCES |

and Thirty Five (35) Seats are not allotted to our college from TS Ed.CET-2023.
Therefore Total Vacant Seats: 37 Seats.

Correspondent. Contact: 9440835139.

**MANASA COLLEGE OF EDUCATION**
(Approved by N.C.T.E. - New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
AMADABAKULA STAGE, KOTHAKOTA - 509381, WANAPARTHY-DISTRICT, TELANGANA STATE.
COLLEGE CODE : MNSA
SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2023-2024.

The following Candidates allotted by Convener TS Ed.CET-2023, has not reported to the college till date. He/She has to report the college on or before 29-11-2023 at 5 P.M. otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admissions on 01-12-2023 at 11:00 A.M. to 5:00 P.M. in the college premises.

| Sl. No. | Rank | H.T. No. | Name | REG | Caste | Sex | Allotment Details | Phase | Methodology |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 6205 | 2336801138 | BAIRIPOGU MADHU BABU | OU | SC | M | REG_SC_OU_GEN | Special Round | BIO.SCIENCES |
| 2 | 18441 | 2316008002 | ERUKALA AKHILA | OU | SC | F | REG_SC_OU_GEN | Special Round | BIO.SCIENCES |
| 3 | 20323 | 2335901085 | KALTHI MOUNIKA | OU | ST | F | REG_ST_OU_GEN | Special Round | BIO.SCIENCES |
| 4 | 3013 | 2315301182 | MG BHARATHI | OU | BC-D | F | REG_OPEN_OU_GEN | Special Round | MATHEMATICS |
| 5 | 18219 | 2335107118 | NAVANEETHA | OU | BC-D | F | REG_BCD_OU_GEN | Special Round | MATHEMATICS |

and Seventeen (17) Seats are not allotted to our college from TS Ed. CET-2023. Therefore Total Vacant Seats:22 Seats.
- Correspondent : Saka Balanarayana.
Contact : 9848466279, 8309164016.

**AMIRTHA AKSHITHA COLLEGE OF EDUCATION**
(Approved by N.C.T.E. New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar
METPALLY, WANAPRTHY-509103, WANAPARTHY - DISTRICT, TELANGANA STATE
COLLEGE CODE : AAWP
SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2023-2024.

The following Candidates allotted by Convener TS Ed.CET-2023, has not reported to the college till date. He/She has to report the college on or before 29-11-2023 at 5 P.M. otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admissions on **01-12-2023** at 11:00 A.M. to 5:00 P.M. in the college premises.

| Sl. No. | Rank | H.T. No. | Name | REG | Caste | Sex | Allotment Details | Phase | Methodology |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 18805 | 2315301935 | N ARUNAJYOTHI | OU | SC | F | REG_SC_OU_GEN | Special Round | Biological Sciences |
| 2 | 20596 | 2336801036 | MANGADODDI PADMAVATHI | OU | BC-D | F | REG_BCB_OU_GEN | Special Round | Biological Sciences |
| 3 | 11179 | 2336003086 | TANUGULA SRAVANTHI | OU | BC-D | F | REG_OPEN_OU_FEMALE | Special Round | Physical Sciences |
| 4 | 26210 | 2335108336 | KOVA DEVRAO | OU | ST | M | REG_ST_OU_GEN | Special Round | SOCIAL SCIENCES |

and Thirty-Four(34) Seats are not allotted to our college from TS Ed.CET-2023. Therefore, Total Vacant Seats: 38 Seats. - Correspondent.
Cell: 8008004096, 8008002715